GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్



## ముగిసిన భారత్-పాకిస్థాన్ డీజీఎంవోల చర్చలు

**టీ మీడియా, మే 12, ఢిల్లీ :**

భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' చర్చలు ముగిశాయి. హాట్‌లైన్ ద్వారా జరిగిన ఈ చర్చల్లో భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, పాకిస్థాన్ డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉండగా, సాయంత్రానికి వాయిదా పడ్డాయి. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు, పీవోకే తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ సైన్యం కవ్వింపులు తదితర పరిణామాలతో ఇటీవల ఇరుదేశాల నడుమ ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

సంపుటి : 7 | సంచిక : 305 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 13.05.2025 | పేజీలు : 3

# ఆపరేషన్ సిందూర్ సక్సెస్

## పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత వారి ఆర్మీదే






### రక్షణ శాఖ అధికారులు

**టి మీడియా, మే 12, ఢిల్లీ :**

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని రక్షణ శాఖ అధికారుల వెల్లడించారు. ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత వారి ఆర్మీదేని పేర్కొన్నారు. ఈ మేరకు ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను రక్షణశాఖ అధికారులు ప్రదర్శించారు.

**ఉగ్రవాదంపైనే మన పోరు: ఏకే భారతి**

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనాలు, క్షిపణులను సమర్థవంతంగా అడ్డుకున్నట్లు ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. తమ పోరు ఉగ్రవాదం, ఉగ్రవాద మౌలిక సదుపాయాలపైనేనని తెలిపారు. అయితే ఉగ్రవాదులకు మద్దతునిచ్చేందుకు పాక్ రంగంలోకి దిగి భారీ నష్టాన్ని మూటగట్టుకున్నట్లు తెలిపారు. పాకిస్థాన్ వైపు నుంచి జరిగిన దాడులను సమర్థంగా తిప్పికొట్టామని, మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని తెలిపారు.

గగనతల రక్షణ వ్యవస్థలో స్వదేశీ తయారీ ఆకాశ్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. చైనా తయారీ PL-15 వంటి క్షిపణులను పాకిస్తాన్ ప్రయోగిస్తే వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. భారత సైనిక స్థావరాలు, వ్యవస్థలు పూర్తిగా పని చేస్తున్నాయని, అవసరమైతే భవిష్యత్తులో ఏవైనా మిషన్లను చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. పీవోకే, పాక్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు నిర్వహించినట్లు ఎయిర్ మార్షల్ తెలిపారు. పౌర నివాసాలకు దూరంగానే దాడులు చేశామని, భారత్ దాడులపై పాకిస్థాన్? దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

**ఏదో లేయర్ వాటిని అడ్డుకుంటుంది: లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్**

గత కొన్నేళ్లుగా ఉగ్రవాద కార్యకలాపాల తీరు మారినట్లు లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకుంటున్నారని చెప్పారు. భారత్ ఎయిర్‌ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను లక్ష్యంగా చేసుకోవడం చాలా కష్టమని అన్నారు. గ్రిడ్ సిస్టమ్‌లో అన్ని లేయర్లు దాటగలిగినా ఏదో లేయర్ వాటిని అడ్డుకుంటుందని వెల్లడించారు.


**హైస్పీడ్ మిస్సైళ్లను వినియోగించాం: వైస్ అడ్మిరల్ ప్రమోద్**

పాకిస్థాన్? జరిపిన గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు తెలిపారు.

ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని రక్షణ శాఖ అధికారుల వెల్లడించారు. ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. పాక్ భూభాగంలో నష్టానికి బాధ్యత వారి ఆర్మీదేని పేర్కొన్నారు. ఈ మేరకు ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను రక్షణశాఖ అధికారులు ప్రదర్శించారు.

# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

### మన విజయాలను ప్రపంచానికి చాటి చెప్పండి సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మే 12,హైదరాబాద్ బ్యూరో:**

హైదరాబాద్‌ని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ కొత్త ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, యాజమాన్యానికి ఆయన శుభాభినందనలు తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వీటితో పాటు -రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణం అన్నారు.

**ఉద్యోగాల కల్పన, సంక్షేమం, అభివృద్ధి..**

మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్ సి ఎల్ , ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజాలు హైదరాబాద్‌లోని తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించిందన్నారు.

**తెలంగాణ నెంబర్ వన్..**

2025లో దావోస్ పర్యటనలో రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి తెలంగాణ నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. పోలీసింగ్, శాంతిభద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉందని సీఎం రేవంత్ తెలిపారు.

**మొదటి రాష్ట్రంగా తెలంగాణ..**

హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్ స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం రేవంత్ అన్నారు. 66 లక్షల మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందన్నారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు.

**మరిన్ని ప్రపంచ స్థాయి పోటీలు నిర్వహిస్తాం..**

ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇలాంటి మరిన్ని ప్రపంచ ఈవెంట్‌ల రాష్ట్రంలో నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని చెప్పారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందన్నారు. రాష్ట్రం వన్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కావాలని కోరుతున్నట్లు తెలిపారు. యువత హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి..మన విజయాలను ప్రపంచానికి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

# బ్లాక్‌మెయిల్స్‌కు భయపడేది లేదు

### జాతిని ఉద్దేశించి ప్రసగించిన ప్రధాని మోదీ



**టీ మీడియా, మే 12, ఢిల్లీ:**

గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని చూస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్స్‌కు భయపడేది లేదనన్నారు. భారత రక్షణదళాలు చూపిన ధైర్యసాహసాలు దేశానికి తలమానికమని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి జాతినుద్దేశించి ప్రసగిస్తున్న ప్రధాని మోదీ ఈ మేరకు మాట్లాడారు.పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ చంపారు. కుటుంబసభ్యుల ముందే దారుణంగా కాల్చి చంపారు. పహల్గాం ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించిపోయింది. పౌరులు, పార్టీలు అన్ని ఒక్కతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసిన వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్ర దాడులకు ఎలాంటి ప్రతిస్పందన ఉంటుందో ఏడో తేదీ రాత్రి భారత్ చూపించింది. నిఘావర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణదళాలు చూపిన ధైర్యసాహసాలు దేశానికి తలమానికం' అని నరేంద్ర మోదీ అన్నారు.

# శేషాచలం అడవుల్లో అసాంఘిక కార్యకలాపాలు

- జిల్లా ఫారెస్ట్ అధికారి జగన్నాథ్ సింగ్



**టి మీడియా, మే 12,అన్నమయ్య :**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎర్రచందనానికి నిలయంగా ఉన్న శేషాచలం అడవుల్లో అసాంఘిక కార్యకలాపాలు జోరందుకున్నాయని అన్నమయ్య జిల్లా ఫారెస్ట్ అధికారి జగన్నాథ్ సింగ్ పేర్కొన్నారు. శేషాచలం అడవుల్లో జరుగుతున్న అరాచకాలను ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తిరుపతి కేంద్రంగా కొందరు అడవుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారు. పకృతిని ఆస్వాదించడం, అడవుల్లోనిజలపాతాలను తిలకించడం, ట్రెక్కింగ్ వంటి వాటిని తెలియజేస్తూ నిర్వాహకులు సోషల్ మీడియాలో కొన్ని గ్రూపులను క్రియేట్ చేశారు. ఈ గ్రూపుల ద్వారా నిర్వాహకులు యువతీ యువకుల కు గాలం వేయడం, అటవీ సౌందర్యాన్ని వీక్షించవచ్చునంటూ ఆశలు చూపి వారిని ఆకర్షించడం జరుగుతుంది. ఈ నిర్వాహకులు తమ గ్రూపుల ద్వారా యువతి యువకులను పోగుచేసి వారికి శేషాచలం అడవుల్లో విడిదిని ఏర్పాటు చేస్తున్నారు.

**మద్యం సేవించి అక్కడే ఎంజాయ్**

పకృతి ఒడిలోని గుండాలకోన, తలకోన వంటి ప్రాంతాలనే కాకుండా నిషేధిత అటవీ ప్రాంతంలో వారికి విడిదిని ఏర్పాటు చేస్తున్నారు. అటవీ ప్రాంతంలోకే విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు. అక్కడికి వెళ్లిన యువతి యువకులు మద్యం సేవించి అక్కడే ఎంజాయ్ చేస్తున్నారు. వారికి కావలసిన సకల సదుపాయాలు నిర్వాహకులు కల్పిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అడవుల్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఈ బృందాలపై అన్నమయ్య జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో స్టింగ్ ఆపరేషన్ జరిగింది. ఈ ఆపరేషన్?లో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి' అని డీఎఫ్?వో అన్నారు.రిజర్వ్? ఫారెస్ట్‌లోకి అక్రమంగా వెళ్లి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన 10మంది యువకులు, ఇద్దరు యువతులను పోలీసులు అరెస్ట్ చేశారని, అటవీశాఖ అధికారులు నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో వీరు పట్టుబడ్డారని డీఎఫ్?వో తెలిపారు. ప్రకృతిని ఆస్వాదించడం, అడవుల్లో జలపాతాలు తిలకించడం, ట్రెక్కింగ్ పేరిట అడవుల్లోకి వచ్చి మద్యం సేవించడం వంటివి చేస్తున్నట్లు గర్తించారు.నిర్వాహకులు అటవీ ప్రాంతంలోనే వంటలు చేయడం వల్ల అడవులకు నిప్పు అంటుకునే అవకాశం ఉందని అన్నారు. క్రూరమృగాలు అడవుల్లోకి వెళ్లిన వ్యక్తులపై దాడి చేసే అవకాశాలు ఉన్నాయని, అందుచేత అడవుల్లోకి వెళ్లడం సురక్షితం కాదని అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్ హెచ్చరించారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





**టీ మీడియా, మే 12, ఖమ్మం బ్యూరో :**

రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు నారాయణపేట, ములుగు, కామారెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, మనం ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సానుకూలంగా ఉన్న దరఖాస్తుల ఆమోదం భూ భారతి పోర్టల్ ద్వారా అందించాలని అన్నారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి నేలకొండపల్లి మండలంలో 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1726 సాదా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, వీటిలో 1179 స్క్రూటిని చేశామని, వారం 10 రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1498 దరఖాస్తులలో 581 దరఖాస్తులు పరిశీలించి 146 ఆమోదించి, 435 తిరస్కరించామని అన్నారు.తిరస్కరించిన ప్రతి దరఖాస్తుకు సరైన కారణం ఉందని అన్నారు. 172 దరఖాస్తులకు డాక్యుమెంట్లు లేని కారణంగా, పొజిషన్ లేకుండా భూమి లేకుండా పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు, మైనింగ్ కు లీజుకు ఇచ్చిన భూముల పట్టా కోసం వచ్చిన దరఖాస్తులు వంటి కారణాలతో తిరస్కరణ జరిగిందని అన్నారు. ఆర్.ఎస్.ఆర్. వేరియేషన్ ఉన్న 315 సర్వే నెంబర్ల పరిశీలన తర్వాత 112 సర్వే నెంబర్ల సమస్యలను డెస్క్ వర్క్ తో పరిష్కరించామని, మిగిలిన వాటికి క్షేత్ర స్థాయి సర్వే అవసరం ఉందని అన్నారు. రాబోయే 10 రోజుల్లో సర్వే పూర్తి చేసి భూ సమస్యలు పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టామని, 94 అసైన్మెంట్ దరఖాస్తులు వచ్చాయని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు పొజిషన్ చెకింగ్, ఆర్.ఎస్.ఆర్. సమస్యలకు సర్వే చేయాల్సి ఉందని, వీటిని 10 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహా రావు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

2లో.. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయడం ఎలా?

3లో.. ఆర్మీ యూనిఫామ్ ధరించి వీధుల్లోకి

# పక్కనే వంశధార....

## తప్పని తాగునీటి ఇబ్బందులు



- చెలమలు తవ్వి తెచ్చుకుంటున్న ప్రజలు

**టి మీడియా, మే 12,శ్రీకాకుళం :**
జిల్లాలోని ఎల్ఎన్‌పేట మండలంలో 15 కిలోమీటర్ల పొడవునా వంశధార నదీ ప్రాంతం ఉంది. కానీ అక్కడి ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. జిల్లాలోని ఎల్ఎన్‌పేట, మిరియాప్పల్లి, వాడవలస మీదుగా దబ్బపాడు గ్రామానికి మెగా రక్షిత నీటి పథకం పైపులైన్లు వేశారు. కానీ గ్రామానికి చివరన ఉన్న ఓ కుళాయి నుంచి 10 - 30 బిందెల నీరు వస్తుండటంతో వారు తమ గ్రామానికి సమీపంలోని వాడవలసకు వెళ్లి తెచ్చుకుంటున్నారు.

**చెలమలే ఆధారం**
గతేడాది అక్టోబరు నుంచి వర్షాలు సరిగా పడకపోవడంతో వంశధార నది ఎండిపోయింది. వచ్చిన కొద్ది నీరు శ్రీముఖలింగం వైపు ప్రవహిస్తోంది. ఇసుకలో అంత దూరం నడవలేక నదీ గర్భంలో చెలమలు తవ్వి నీళ్లు తెచ్చుకుంటున్నారు. నది చెంతనే ఉన్నా తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నదిలో బోరు ఏర్పాటు చేసినా మోటారు లేకపోవడంతో రక్షిత నీటి పథకం ఉన్నా తమకు ఎలాంటి ఉపయోగం లేదని వారు వాపోతున్నారు.

**ఇసుక అక్రమ తవ్వకాలే దీనికి కారణం**
హిరమండలం మేజర్ పంచాయతీలో వేసవి ప్రారంభం నుంచే తాగునీటి ఎద్దడి నెలకొంది. పాత హిరమండలం, శుభలయ కాలనీ, మూలి, ఎస్సీ వీధుల్లో ఒకటి, రెండు బిందెలే నీరు సరఫరా అవుతోంది. వంశధార చెంతన ఉన్నప్పటికీ భూగర్భ జలాలు అడుగంటడంతో రక్షిత నీటి పథకాల బోర్ల నుంచి నీరు అందడం లేదు. గొట్టా బ్యారేజీ దిగువన ఇసుక అక్రమ తవ్వకాలే దీనికి కారణమని గ్రామస్థులు చెబుతున్నారు. ఓ పరిశ్రమ ద్రవరూప ఉత్పత్తులకు భారీగా నీరు వినియోగిస్తున్నట్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయడం ఎలా?

- కావాల్సిన పత్రాలు




**టి మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో:**
వ్యాధులు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న పేదలను సీఎంఆర్ఎఫ్(ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుంది. వైద్య చికిత్స కోసం కొంత మేర ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుంది. సమాజంలోని బడుగు బలహీన వర్గాలు, తెల్లకార్డుదారులు, దారిద్ర్య రేఖకు దిగువన(బీపీఎల్‌కు) ఉన్న వారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు. అయితే చాలా మందికి ఈ పథకం గురించి అంతగా అవగాహన లేదు. కొద్దిమందికి తెలిసినప్పటికీ అప్లై చేసుకునే విధానం తెలియదు. ఈ పథకానికి ఎలా అప్లై చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. కొన్ని రకాలైన వ్యాధులకు, సర్జరీలు, ఇతర వైద్య సదుపాయాలను పొందేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి రావొచ్చు. ఆరోగ్యశ్రీ పథకం ఉన్నప్పటికీ అన్ని జబ్బులు వాటి పరిధిలోకి రావు. అలాంటప్పుడు వారు ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లి చికిత్స చేయించుకునే స్తోమత అందరికీ ఉండక పోవచ్చు. కానీ మెరుగైన వైద్య సహాయం తప్పనిసరి కావచ్చు. అలాంటప్పుడు ఉపయోగపడేదే సీఎం సహాయనిధి. ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత సంబంధిత ఖర్చులను తగిన బిల్లలను సమర్పించి సీఎం సహాయనిధి పొందవచ్చు.

**కావాల్సిన డాక్యుమెంట్లు**
హాస్పిటల్ రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ ,పేషెంట్ డిశ్చార్జి సమ్మరి, బ్యాంక్ అకౌంట్ నెంబర్, రేషన్ కార్డు వివరాలు, ఇన్‌ఫేషెంట్ వివరాలు,పైన వివరించిన పత్రాలు సిద్ధం చేసి స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు లేఖను జతచేసి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. పూర్తిస్థాయి వివరాలకు సంబంధించిన డాక్యుమెంట్లను ఎమ్మెల్యే ఆఫీస్?నకు సమర్పించాలి. ఆయన పర్సనల్? అసిస్టెంట్ ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపిస్తాడు. వారు క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతారు. తర్వాత మూడు, నాలుగు మాసాల్లో ఖర్చు చేసిన డబ్బుల్లో కొంత మేర పేషెంట్ పేరిట చెక్కు రూపంలో విడుదల చేస్తారు.

## వారోత్సవాల ముగింపుకుఆహ్వానం

- ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**
అఖిల పక్ష ఐక్యవేదిక వారోత్సవాల ముగింపు సమావేశాలకు ప్రముఖులను ఆహ్వానించడానికి హైద్రాబాద్ వెళ్లిన అధ్యక్షుడు సతీష్ యాదవ్. హైదరాబాదు లో ఉన్న మాజీ ఎమ్మెల్యే జయరాములు కుటుంబ సభ్యులతో సమావేశమైన తర్వాత బిసి సంగ్, పూలే కమిటీ అధ్యక్షులు సంగేమ్ సూర్య రావుని తెలుగు యూనివర్సిటీ దగ్గర కలిసి ఆయనను మే 24 న జరిగే ఐక్యవేదిక వారోత్సవాల ముగింపు సమావేశాలకు హాజరు కావాలని అలాగే అదే రోజున జరిగే మాజీ ఎమ్మెల్యే జయ రాములు 40 వర్ధంతి సభలో పాల్గొనాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సూర్య రావు వనపర్తి లోనే గాక మహబూబ్నగర్ లో కూడా జయరాములు వర్ధంతి జరుపుకుందామని పిలుపునిచ్చారు. అలాగే ఇప్పటి నుండి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 42 సార్లు గెలిచిన బీసీ మాజీ ఎమ్మెల్యేల జయంతులు, వర్ధంతులు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



## హెడ్ కానిస్టేబుల్ లకు ఎఎస్ఐలుగా పదోన్నతి

- విధుల పట్ల బాధ్యతలు కూడా పెరుగుతాయి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**టీ మీడియా,మే 12,గోదావరిఖని :**
పదోన్నతులతో విధుల పట్ల మరింత బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఎఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు.భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీస్ సేవలు అందించాలని,పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## నియోజకవర్గం అభివృద్ధికై రూ.3కోట్లు కేటాయింపు

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**టీ మీడియా,మే 12,గోదావరిఖని :**
హైదరాబాద్ సచివాలయంలో సోమవారం రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి రామగుండం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించాలని కోరగా,సానుకూలంగా స్పందించిన మంత్రి ఆ పనులకై దాదాపుగా 3కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలోని రాజీవ్ రహదారిపై సిమ్స్ కాలేజీనీ దాని అనుబంధ గల జిజిహెచ్ ఆసుపత్రినీ కలుపుతూఫుట్ ఓవర్ బ్రిడ్జి,సిమ్స్ కాలేజీ ముందర అందమైన ముఖద్వారాన్ని నిర్మించుటకై దాదాపుగా రూ.3 కోట్ల రూపాయలు అవసరమవగా,సంబంధిత మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి ఆ పనుల గురించి తెలుపగా, వెంటనే సానుకూలంగా స్పందించి డబ్బులు కేటాయించినందుకు వారికి రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదములు తెలియజేయడం జరిగిందని,అనంతరం రోడ్లు,భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి పనుల గురించి తెలియజేయడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్యే వెంట ఆర్ఎంసి ఎస్సి విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్,తదితరులున్నారు.

## ఘనంగా గౌతమ బుద్ధిని జయంతి వేడుకలు



**టీ మీడియా మే 12:ధర్మారం:**
మండల కేంద్రంలో గౌతమ బుద్ధుని జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. బౌద్ధ ఉపాసకుడు బొల్లి స్వామి ఆధ్వర్యంలో బుద్ధుని ప్రతిమకు పూల మాల వేసి2587వ బౌద్ధ పౌర్ణిమ బుద్ద జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. బుద్ధుని బోధనలు సమస్త ప్రపంచ ప్రజలలో ప్రపంచానికి శాంతి అహింసా మార్గాన్ని ప్రబోధించిన గొప్ప మానవతవాది అని గొప్ప తత్వవేత్త జీవకోటి ప్రజా తత్వాన్ని బోధించిన కరుణ హృదయుడు. కరుణ హృదయం లేని ప్రజ్ఞ నిస్సాయమైనది ప్రతి మనిషికి ప్రతి మనిషి మీద కరుణ ఉండాలని బోధించిన విశాల భావాలు అవధులు లేని కరున ఉండాలని బోధించారని ప్రపంచ ప్రవక్తలలో మొదటి ప్రవక్త గౌతమ బుద్ధుడేనని,ప్రతి వ్యక్తి బుద్ధుని బోధనలు చదివి విజ్ఞాన వదంతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంపెల్లి రాజేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గోనె సత్యనారాయణ, దాగేటి కొమురయ్యా, బొడ్డు భూమయ్య, సుందరగిరి పోశెట్టి, బైకాన మల్లమ్మ, పాలకుర్తి బుచ్చయ్య. తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు అండగా ప్రభుత్వం

- డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి



**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**
రైతులతో మమేకం కావడానికి , క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సోమవారం గోపాల్ పేట్ మండలం మున్ననూర్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగాపాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక పనిముట్ల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. కూలీల కొరత ఇబ్బందులతో పాటు శ్రమ ,పెట్టుబడితగ్గించడంలో ఆధునిక పనిముట్లు, యంత్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నాటడం, కలుపు తీయడం ,మందుల పిచికారి, ఎరువులు అందించడం, నీటిపారుదల, రవాణా, పంట కోతలు, నూర్పిడి వంటి ముఖ్యమైనపనుల్లో కొత్తగా మార్కెట్లోకి వస్తున్న వివిధ పనిముట్ల ,యంత్రాలను రైతులకు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలైన మొదటి వర్షాకాలం పంట కాలంలో మునుపెన్నడు లేని విధంగా 66 లక్షల ఎకరాలలో 153 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించగలిగినామని అన్నారు.పండించిన వరి ధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వమే కొన్నదని అందులో సన్న వడ్లకు 500 బోనస్ కూడా ఇచ్చిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఒక వ్యవసాయ రంగం పై మాత్రమే 54 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అందులో భాగమే రెండు లక్షల రుణమాఫీని 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీ చేశామని అన్నారు. వ్యవసాయ పనిముట్లు, యంత్రాలపై గత కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీలపై యంత్రాలను రైతులకు ఒదించేవారు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంబంధించిన యంత్రాలపై ఎలాంటి సబ్సిడీ ఇవ్వకుండా రైతులకు నష్టం చేసిందని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఖర్చులు తగ్గుదల ,సమయం ఆదా, వేగవంతంగా పనులు పూర్తి కావడం ,సాగు విస్తీర్ణం పెరుగుదల, ఉత్పాదక సామర్థ్యం పెరుగుదల వంటి అంశాలలో సాధిస్తున్న ప్రగతి గూర్చి మా రైతులకు అండగా ఉండాలని కోరడం జరిగింది.
నేడు మార్కెట్లో సేంద్రీయ పంటలకు మంచి డిమాండ్ ఉంది కాబట్టి రైతులు ఎక్కువగా సేంద్రియ వ్యవసాయానికి మొగ్గు చూపాలని కోరడం జరిగింది.రైతులు ఒక వరి పంటను పండించకుండా వివిధ రకాల పంటలు పండించి మంచి లాభాలు పొందాలని అన్నారు.రైతులు అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను వాడి లాభదాయకంగా లబ్ధి పొందాలని సూచించారు. విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి శాలువలు కప్పి సన్మానించడం జరిగింది.వ్యవసాయంలో రసాయనిక ఎరువులను తగ్గించి పంటలను ఏ విధంగా పండించాలే అనే అంశంపై రైతులకు శాస్త్రవేత్తలు విన్నవించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు , గోపాల్ పేట్ సింగల్ విండో అధ్యక్షుడు రఘు,గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్, గ్రామ రైతులు, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిరమల్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సత్యం, రాములు, రమేష్ , అంజి,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆలయంలో 13 సవర్ల బంగారం అదృశ్యం

**టి మీడియా, మే 12, తిరువనంతపురం :**
కేరళలోని శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయానికి చెందిన అదృశ్యమైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆలయ స్ట్రాంగ్ ?రూమ్ నుంచి సుమారు 40 మీటర్ల దూరంలోని ఇసుకతిన్నెల్లో ఉన్నట్లు పోలీసులు శనివారం గుర్తించారు. ప్రాథమిక నిర్ధరణలో ఇది దొంగతనం కాదని తేల్చారు.

**13 సవర్ల బంగారం స్వాధీనం**
ఆలయ గోపురానికి తాపడం కోసం భక్తులు 13 సవర్ల బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. మే10న లాకర్ తెరిచినప్పుడు బంగారం అదృశ్యమైందని ఆలయ అధికారులు కనుగొన్నారు. ఈ విషయాన్ని ఆలయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.విచారణ నిమిత్తం పోలీసులు మెటల్ డిటెక్టర్లు ఉపయోగించారు. బాంబు స్క్వాడ్లతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో బంగారాన్ని ఇసుక తిన్నెల్లో కనుగొన్నారు. అదృశ్యమై బంగారం మొత్తం స్వాధీనం చేసుకున్నామని తిరువనంతపురం డీసీపీ నాగుల్ రాజేంద్ర దేశ్?ముఖ్ వెల్లడించారు. ప్రాథమిక విచారణలో దొంగతనం కాదని తేలినట్లు చెప్పారు.

**లాకర్ తెరిచినప్పుడే తప్పిపోయిందా!**
అయితే ఈ ఘటన ఎప్పుడు జరిగిందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని డీసీపీ తెలిపారు. మే 7, 10 తేదీల్లో బంగారం పోయుండొచ్చని అంచనా వేశారు. ఇది ఒకరి చేతుల నుంచి పోగొట్టుకున్నదా, ఇంకేమైనా జరిగిందా విషయం తేలాల్సి ఉందని డీసీపీ పేర్కొన్నారు. బంగారం ఎలా అదృశ్యమైందో తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు.

**అనంత పద్మనాభ స్వామి ఆలయ విశిష్టత**
శ్రీ మహా విష్ణువు 108 దివ్య దేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ మూర్తి స్వరూపాన్ని ఇక్కడ దర్శించవచ్చు. పద్మాన్ని నాభి యందు కలిగిన వాడు కనుక ఈ ఆలయంలో స్వామిని అనంత పద్మనాభుడిగా పిలుస్తాం. ఈ ఆలయంలో సంపద యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిది. లక్షకోట్లు విలువ చేసే సంపదతో స్వామివారు ప్రపంచంలోనే అత్యంత ఐశ్వర్యమూర్తిగా అవతరించారు. వందల సంవత్సరాలుగా ఆ సంపద ఆలయంలోనే నిక్షిప్తం చేసుకున్న స్వామి నిజంగా అనంతుడే. లోకంలో విపత్తులు సంభవించే సమయాల్లో పరంధాముడు, ఆర్తితో పిలిస్తే ఆదుకుంటాడని భక్తులు నమ్ముతారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసిన సంక్షేమ సంఘం సభ్యులు



**టీ మీడియా, మే 12, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని షాపూర్ నగర్ టీఎస్ఐఐసీ"ఎలైట్ కౌంటీ" అపార్ట్ మెంట్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గానికి నా అభినందనలు. అపార్ట్మెంట్ వాసులు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికై కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నూతన అధ్యక్షులు మహమ్మద్ సిద్దిక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రెటరీ పిల్లి శంకర్, కోశాధికారి నరేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రషీదుల్లా ఖాన్, సతీష్, రవీంద్రనాథ్, నాగ తేజ, ఎం.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి కృషి చేస్తా

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, మే 12,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యచరణలో భాగంగా పలు సమస్యలతో వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## అహంకారాన్ని జయించడం గొప్ప విజయం

- బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**టీ మీడియా, మే 12,మేడ్చల్:**
సుభాష్ నగర్ 130 డివిజన్ సాయిబాబా నగర్ లోని "నక్షిణ్ బుద్ధ విహార్" దేవాలయంలో నిర్వహించిన బుద్ద జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చని, బాహ్య శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమని మానవాళికి దిశానిర్దేశం చేసిన గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బుద్ధ దేవాలయం కమిటీ అధ్యక్షులు యశ్వంత్ జోన్డేల్, ఉపాధ్యక్షులు భీమ్ రావు కాండే, ప్రధాన కార్యదర్శి దిలీప్, జే. గౌతమ్, డబ్ల్యూ. దమ్మానం, కె. బాలాజీ, నాయకులు పెద్ద వెంకట స్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, కావలి రవి, వల్లీ భాయ్, జాంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములు పెద్దల పాలు

- ఎంఆర్‌పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్



**టీ మీడియా,మే 12,పెద్దపల్లి :**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ%శీ%లో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన తాండ్ర శ్రీనివాస్,పెద్దపల్లి మండలం లో ఏండ్ల తరబడి వెనుకబాటుతనానికి గురై సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన ఎస్ సి మాదిగ కులస్తులైన నిరుపేదలకు పెద్దపల్లి మండలంలోని గౌరీరెడ్డిపేట,కొత్తపల్లి గ్రామాల్లో గత 20. సంవత్సరాల క్రితం అసైన్మెట్ ప్రభుత్వ భూములు కేటాయిస్తే, ఆ భూములపై కొందరు భూస్వాముల కన్నుబడి%శీ%దని ఎం ఆర్ పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు.తాండ్ర శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.వారికి కేటాయించిన భూములను, అతి తక్కువ ధరలకు కాజేస్తున్నారని.పెదలకు ఇచ్చిన భూములను భూస్వాముల పేరుమీద అక్రమ పట్టాలు చేపిస్తున్నారని అన్నారు.భూ బదిలీ నియంత్రణ చట్టం 1959 ప్రకారం, వారసత్వ సెక్షన్ 42 ప్రకారం వేరే వారికి అమ్మడానికి,కొనడానికి వీలు లేనప్పటికీ, చట్టాలను అతిక్రమించి భూములు కాజేసిన వారి వివరాలు గ్రామాల వారిగా సేకరించి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ వారికి గాని ప్రభుత్వ కానీ ఉపయోగించాల్సిందిగా, తమరికి ప్రజా ప్రయోజనాల కోసం విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ ఎస్ సీనియర్ నాయకులు కల్వల మల్లేష్,ఎం ఆర్ పీ ఎస్ సినియర్ నాయకులు నేరువట్ల రామస్వామి, మండల్ ఇంచార్జి అంబాల నరేష్,పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్ పాల్గొన్నారు.

# ఆర్మీ యూనిఫామ్ ధరించి వీధుల్లోకి

• **ఇద్దరు వ్యక్తులు అరెస్ట్**



**టీ మీడియా, మే 12, చండీగడ్**
: పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇద్దరు వ్యక్తులు ఆర్మీ అధికారులంటూ వీధుల్లో తిరుగుతూ పట్టుపడ్డారు. ఓ అధికారి యూనిఫామ్‌ను దొంగలించి మరి తిరుగుతుండగా పోలీసులు వీరిని అరెస్ట్ చేశారు. ఈ ఘటన పంజాబ్‌లోని పటియాలాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఎయిర్‌ఫోర్స్ యూనిఫాం ధరించి ఆఫీసర్లుగా చలామణి అవుతూ ఇద్దరు వ్యక్తులు వీధుల్లో తిరుగుతున్నారు. అనుమానం వచ్చి ఆరా తీయగా నకిలీ అధికారులు అని తేలింది. దీంతో వారిద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ జస్వీందర్ సింగ్ తెలిపారు. వీరిని పటియాలా జిల్లా జీరక్‌పుర్‌కు చెందిన సుఖ్‌ప్రీత్ సింగ్, సుఖ్‌బీర్ సింగ్‌లుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

**యూనిఫాం దొంగతనం**
సుఖ్‌ప్రీత్ సింగ్ ధరించిన యూనిఫాం గుజరాత్‌కు చెందిన ఓ అధికారిదని పోలీసులు తెలిపారు. "చండీగఢ్?లోని బహ్లానాకు చెందిన ఓ దర్జీ దానిని తయారు చేసి కొరియర్ చేశాడు. ఆ ఇద్దరు వ్యక్తులు మే 5న రాత్రి కొరియర్ ఆఫీసు నించిఈయూనిఫాంను దొంగలించారు. తర్వాత ఆ యూనిఫాంను ధరించి వీధుల్లో తిరగడం ప్రారంభించారు. ఇప్పటికే నిందితులపై కేసు నమోదు చేశాం. ఇద్దరు యువకులను మరింత విచారించి వారు ఏ ఉద్దేశంతో ఈ పని చేశారో తెలుసుకుంటాం. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటాం" అని డీఎస్పీ జస్వీందర్ సింగ్ తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిలో ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి పర్యటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత నుంచి భారత్, పాకిస్థాన్ మధ్య విబేధాలు భగ్గుమన్నాయి. ప్రతీదాడిగా భారత్? ఆపరేషన్? సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై దాడులు జరిగింది. దీంతో గత నాలుగు రోజు పాటు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాకిస్థాన్ కూడా భారత్‌పై దాడులకు దిగింది. వాటిని భారత్ దీటుగా ఎదుర్కొంది.

# ప్రజావాణి ద్వారా భాదితులకు బరోసా

• **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**టీ మీడియా,మే 12, వనపర్తి బ్యూరో :**
ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 07 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 7 ఫిర్యాదుల్లో 2, భూతగాదాల ఫిర్యాదులు, 2,కుటుంబ తగదాల ఫిర్యాదులు 3, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

**పాదదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీ**
సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మంది కానిస్టేబుళ్లకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళు మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి కి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక ,సంఘ్ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాదారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.





## బ్రహ్మోత్సవాలలో ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు మండలం కంచరావుపల్లి గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు గ్రామ ప్రజల మేరకు పాల్గొన్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. తదనంతరం స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అందరు సంతోషంగా ఉండాలని గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కంచరావుపల్లి గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## వర్ధంతిలో పాల్గొన్న చిన్నారెడ్డి, ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ 31వ వార్డు మాజీ కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు.రాధాకృష్ణ సేవలు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. వారి సతీమణి మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి ఆహ్వానం మేరకు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య,వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ , వనపర్తి మండల్ ఎన్ఎస్యుఐ అధ్యక్షులు ఎత్తం చరణ్,కోళ్ల వెంకటేష్ ,రాగి వేణు, మణిగిల్ల బాలరాజు, జానంపేట నాగరాజ్,ఆసిఫ్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజుతదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగినది.

## ప్రథమ చికిత్స కేంద్రం సీజ్



**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లా బృందం ( రవికుమార్ ఇంచార్జి డిఈఎంఒ ) రామకృష్ణ (డీఈవో ) వనపర్తి లో సోమవారం తనిఖీలు నిర్వహించటం జరిగింది. వనపర్తి న్యూబస్టాండ్ సమీపంలో అర్హత లకు మించి వైద్యం చేస్తున్న తిరుపతయ్య ప్రథమ చికిత్స కేంద్రం ను సీజ్ చేయటం జరిగింది.



## వైభవంగా స్వామి కళ్యాణం

**టీ మీడియా,మే 12, తుర్కపల్లి :**
మండలంలోని వెంకటాపురం గ్రామంలోని స్వయంభు వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వంశపారంపర్య పౌరోహితులు రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణోత్సవంలో భాగంగా అమ్మవారిని, స్వామి వారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చి వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం శ్రీ రామ భక్త భజన మండలి మల్లాపురం, శ్రీ శివరామకృష్ణ భజన మండలి వేల్పు పల్లి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ యాదగిరిగుట్ట వారి ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరి వాసుదేవ రెడ్డి, గుంటి మహేష్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, వేముల దశరథ, పల్లెపాటి కరుణాకర్, చంద్రహాస్, కొండపాక మహేష్, కర్రే రాజ్ కుమార్, ఉపేందర్, కరుణాకర్, చిలువేరు రవి ,చిన్న నరసింహారెడ్డి, ఆరుట్ల ఉదయ్ రెడ్డి, అన్నదాతలు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, కల్లూరి సతీష్ రెడ్డి ,గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్కాకు వెళ్తున్న వ్యక్తిని సన్మానించిన జిల్లెల చిన్నా రెడ్డి

**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు సయ్యద్ అబ్రారర్ సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర మక్కాకు వెళ్ళనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి మాట్లాడుతూ. ఇస్లాం ఐదు సూత్రాలలో మక్కా యాత్ర ఐదవదని అన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఒక్క సారైన మక్కా హజ్ యాత్ర చేయాలన్నారు.సం. కాలంలో ఎప్పుడైనా హజ్ యాత్ర చేస్తే వాటిని ఉమ్రా అంటారన్నారు.ముస్లిం సోదరులు జిల్లెల చిన్నా రెడ్డికి అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ముస్లిం సోదరులు ఆశీర్వదించినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా,జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, కోళ్ల వెంకటేష్ , రాగి వేణు, ఎండి అనిష్ ,ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపంణీ**
ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 68చెక్కులను 34,03,000 /- రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందలేని నిరుపేదలను ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషితో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు సహకారం అందజేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.వనపర్తి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనుఅందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లెలచిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య , పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి . పెంటన్న యాదవ్,వనపర్తి పట్టణ అధ్యక్షుడు నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్ , వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, వనపర్తి మండల్ ఎత్తం చరణ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి,అబ్దుల్లా, జానంపేట నాగరాజు, ఎండి అనిష్ , గోవర్ధన్ ,పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు శ్రీరంగాపురం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీకు ఎక్స్ లెన్స్ పురస్కారం

**టి మీడియా, మే 12,పినపాక ప్రతినిధి:**
సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ కు ఐఐఐఈ ఎక్స్ లెన్స్ పురస్కారం దక్కింది. బహుముఖ విస్తరణ, ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ ఛైర్మన్ , సీ ఎండీ ఎన్.బలరామ్ కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తరఫున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మరియు ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ భాస్కర్ సంస్థ సీఎండీకి అందజేశారు. సింగరేణి సీఎండీగా ఎన్.బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని ముందుకు తీసుకెళ్తుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ,సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతి ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## జవాన్‌ల సేవలు మరువలేనివి

• **బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



**టీ మీడియా, మే 12,బజార్ హత్నూర్:**
దేశ రక్షణలో జవాన్‌ల సేవలు మరువలేనివని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. మండలంలోని జాతర్ల గ్రామానికి చెందిన ఆర్క మేఘనాథ్ సీఆర్పీఎఫ్ జవాన్ జార?ండ్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సోమవారం వారి స్వగ్రామం జాతర్లలో జరిగిన అంతః క్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేఘనాథ్ భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబానికి దూరంగా వెళ్లి దేశ సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టమని, అనారోగ్యంతో జవాన్ మేఘనాథ్ చనిపోవడం బాధాకరమని, మేఘనాథ్ ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు. మేఘనాథ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. గిరిజన శాఖ ద్వారా కుటుంబానికి న్యాయం జరిగిలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓ వైపు భారీ వర్షాలు- మరోవైపు వేడి గాలులు

### 15 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం



**టీ మీడియా,మే 12,ఢిల్లీ :** భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు చోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటే, మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరుగా వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే రానున్న మూడు రోజుల పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిస్తే, మరోవైపు వేడి గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఐఎండీ అంచనా ప్రకారం మే 12 నుంచి 15 వరకు ఉరుములు మెరుపులతో పాటు బలమైన గాలులు వీస్తాయి. ఇవి కొన్ని ప్రాంతాల్లో ఉపశమనం కలిగించేలా ఉంటే, మరికొన్ని చోట్ల ఆందోళనకరంగా ఉంటాయని ఐఎండీ పేర్కొంది. దేశరాజధాని దిల్లీలో రానున్న ఐదు రోజుల పాటు వాతావరణం చల్లగా ఉంటుందని సూచించింది. తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది. విభిన్న వాతావరణ మార్పులు కారణంగా మే 11-12 తేదీల్లో జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్?ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో 40-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని అంచనా వేసింది.

**ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు**
ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్?ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ముఖ్యంగా అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.




## బుద్ధవనంలో ప్రపంచ సుందరీమణుల ధ్యానం

**టీ మీడియా,మే 12,-నాగార్జునసాగర్ :** మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వివిధ దేశాలకు చెందిన 22 మంది సుందరీమణులు నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ బుద్ధవనంలో పర్యటించారు. వారికి గిరిజన, జానపద నృత్య కళాకారులు ఘనస్వాగతం పలికారు. వారంతా అక్కడి పరిసరాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. బౌద్ధ థీమ్‌పార్క్‌లోని బుద్ధ విగ్రహాల వద్ద జరిగిన ధ్యానం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ పర్యాటక సంస్థ విజయ్ విహార్‌లో కొంతసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం సుందరీమణులంతా ఫొటోషుట్‌లో పాల్గొని సందడి చేశారు. బుద్ధపూర్ణిమ సందర్భంగా వారంతా బుద్ధవన పర్యటనకు వచ్చినట్లు అక్కడి నిర్వాహకులు తెలిపారు. ఇండియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, శ్రీలంక, బంగ్లాదేశ్, కంబోడియా, మయన్మార్, వియత్నాం, జపాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, లెబనాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేసియా, మంగోలియా, నేపాల్, తుర్కియే, చైనా, థాయ్‌లాండ్, ఆర్మేనియా దేశాలకు చెందిన సుందరీమణులు ఇవాళ బుద్ధవనంకు వచ్చిన వారిలో ఉన్నారు.

## ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ

### -మే నెల 26 నుంచి జులై 26 వరకు

**టీ మీడియా,మే 12,-హైదరాబాద్ బ్యూరో :** రైతులు, ప్రభుత్వ స్థలాలు, పట్టాదారుల భూములు, చెరువుల హద్దులను గ్రామ నక్షలు, రెవెన్యూ రికార్డుల ద్వారా ఆధునీకరించేందుకు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల రెవెన్యూ అధికారులు త్వరలోనే ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి చట్టం అమలవుతున్నందున రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు సి.నారాయణరెడ్డి, గౌతమ్‌లు ఈ నిర్ణయం తీసుకున్నారు.



**మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు**
రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని 44 మండలాల్లో ఒక్కోదానికి 30 మంది చొప్పున ఎంపిక చేసిన సర్వేయర్లకు మే నెల 26 నుంచి జులై 26 వరకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. 17వ తేదీ వరకూ మీసేవా కేంద్రాల్లో ఆసక్తి ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్లు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. శిక్షణ నిమిత్తం ఓసీలకు రూ.10 వేలు, బీసీ రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే రూ.25 వందల ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

**యజమానులకు చిక్కులు**
గతంలో ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పుడు 60 శాతానికిపైగా భూముల వివరాలు తప్పుగా నమోదైనట్లు పలు రకాల ఆరోపణలు వచ్చాయి. తమ స్థలాలను సర్వే చేయాలని యజమానులు రెవెన్యూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. మండలంలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్ భూములను సర్వే చేసి డివిజన్ చేయాలంటే కనీసం 60 నుంచి 90రోజులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరికొన్ని సందర్భాల్లో తమ ఆడపిల్లల వివాహాలకు భూములు అమ్ముకుందామంటే సరిహద్దులు సరిగ్గా లేకపోవడంతో సర్వేయర్ వచ్చి హద్దులు నిర్ణయించేంత వరకూ పెళ్లిళ్లు వాయిదాలు పడుతున్నాయి.

**సర్వే ధ్రువీకరణ మాత్రమే**
ట్రైనింగ్ అనంతరం రైతులు, ప్రైవేటు వ్యక్తులు తమ భూములను సర్వేయర్ల ద్వారా సర్వే చేయించుకోవచ్చు. గ్రామ నక్ష, రెవెన్యూ రికార్డులలో ఆయా భూముల సరిహద్దులు సక్రమంగా ఉన్నాయని శిక్షణ పొందిన సర్వేయర్లు ధ్రువీకరించనున్నారు. వారసత్వంగా వచ్చిన భూములను పంచుకున్నప్పుడు విభజించి సరిహద్దుల మ్యాప్‌ను ఇవ్వనున్నారు. వివాదాస్పద భూములుంటే మాత్రం ప్రభుత్వ సర్వేయర్లు వచ్చి నేరుగా పరిశీలించనున్నారు.